A-00012

Issued—5-2-1955



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

MONDAY, 10th MAY 1954

VOLUME VII — No. 1

CONTENTS

PRINTED BY SREE PANDURANGA PRESS, ELURU
FOR THE SUPERINTENDENT
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL

1955

PRICE, 6 annas

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, the 10th May 1954

The Assembly met in the T L N Sabha Hall, University Campus, Waltair, at eleven of the clock, Mr. Speaker (The Hon Sri N. Venkatramaiya) in the Chair

I.—QESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

Gajulapalle Tank

* 441 Q-Sri T. LAKSHMINARAYANA REDDI :- Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether the ryots of Nidimamidi village of Penukonda taluk represented to the Government to take up immediate repairs to Gajulapalle tank, and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Sri P. PUNDARIKAKSHA CHARYULU :— ఈ నిడి మామిడి గ్రామము అనేది ryotwari area క్రింద వస్తున్నదా, లేకపోతే taken over estates క్రింద వస్తున్నదా ? Taken over estates క్రింద వస్తే, ఈ చెరువుల తాలూకు repairs చేయడానికి తగినటువంటి సిబ్బంది లేదని ప్రజాసంస్థలు, Legislators తర్వాత Departmental Officers కూడ ప్రభుత్వానికి అనేక పర్యాయములు విజ్ఞప్తి చేశారు కనుక దాన్ని గురించి ప్రభుత్వము ఏమి సెలవిస్తుంది ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఈ నిడిమామిడి అనేది taken over estate క్రింద రాదు. ఇది అనంతపురం జిల్లాలోని పెనుగొండ తాలూకాలో ఒక చిన్న గ్రామము. జమీందారీ గ్రామము కాదు. దానికి ఏమాత్రం సంబంధంలేదు.

Sri T. LAKSHMINARAYANA REDDI :— ఈ చెరువు పైన ప్రభుత్వము దాదాపు 130 వేల రూపాయలు ఖర్చుపెట్టి 15 ఎకరాలు మాత్రము సాగుచేస్తున్నది. అక్కడ రైతులకు ఉన్నటు

వంటి ఇబ్బంది ఏమిటంటే, ఈ చెరువు సంవత్సరానికి రెండుమార్లు నిండి తేనే, ఎక్కువ సాగుచేయడానికి వీలున్నదంటున్నారు. ఇపుడు ప్రభుత్వము ఆ చెరువుయొక్క shutters తీసివేయించారు. వాటిని తిరిగి కట్టించుకు తొలగించారు. దానితోపాటు ఆ చెరువు గట్టుయొక్క levelకూడ ఎత్తుచేసి నట్లైతే, ఎక్కువ సాగుచేయడానికి అవకాశ ముంటుందనే విషయాన్ని ప్రభుత్వము గమనించి, ఆ విధంగా దాని level ఎక్కువ చేస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఆ ప్రశ్న ఇంకొకటు వేస్తే అర్థమవుతుందను కొంటాను.

Sri T. NAGI REDDI :—ఈ రైతుల నుంచి ప్రభుత్వానికి representation రాలేదని అన్నారు కాని, ఈ చెరువుక్రింద ప్రతి సంవత్సరం ఎంత సక్రమంగా సాగు అవుతుందనే information ప్రభుత్వం వద్ద ఉన్నదా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఇప్పుడువారు చెప్పుతూఉంటే కొంత అర్థమవుతున్నది. 15 ఎకరాలు మాత్రమే సాగవుతున్నది, ఎందుకు ఇంత తక్కువ సాగవుతున్నది. ఇంకా ఎక్కువ సాగుచేయుడానికి అవకాశమున్నదంటున్నారు. ఆవిధంగా అవకాశముంటే దాన్ని విచారించి, ఆ విధంగా చేయడానికి ఆలోచిస్తాము.

Representation regarding Devarakonda hill in East Godavari District.

*442 Q—Sri Y. V. KRISHNA RAO :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) whether the Government received any representation that Devarakonda hill in Gontuvanipalem village in Yellavaram Taluk, East Godavari district should not be classified into special unreserve ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri K. KOTI REDDI :—

clause (a) : Yes. The representation was received from the Hon. Member who moved this question.

clause (b): A report has been called for from the Collector of East Godavari and its receipt is awaited.

Properties of Sri Sitaramsawamy temple in Nagul·palli village of Visakhapatnam District.

* 413 Q—Sri K. GOVINDA RAO :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state

(a) whether the Government have received any memorandum stating that the properties of Sree Sitaramaswamy Temple situated in Nagulapalli Village Anakapalle, Visakhapatnam District, are being enjoyed by the son of the deceased donor, Sri Malla Ramu Naidu of Nagulapalli; and

(b) if so, what the Government propose to do in the matter:

The Hon. Sri T. VISWANATHAM —

(a) Yes.

(b) The matter has been fully enquired into. The allegations contained in the memorandum are baseless.

(a) అవును.

(b) ఈ విషయము సంపూర్తిగానే విచారించడమైనది. అందులో వ్రాసినటువంటి allegations నిరాధారములనే అభిప్రాయమునకు రావడం జరిగింది.

Sri C. V. K RAO·—అయ్యా, ఇది సంపూర్తిగా పరిశీలించి, తుదకు ఇది baseless అని కనిపెట్టడం జరిగిందంటే, కొండను త్రవ్వి ఎలుకను కనిపెట్టినట్లున్నదికదా !

The Hon. Sri T. VISWANATHAM:— ఎలుకలను పట్టాలని కొండను త్రవ్వితే ఎలుకలే దొరుకుతాయి.

Sri K. GOVINDA RAO:— ఈ పరిశోధన పూర్తి అయిన మీదట Board of Trustees నేమైనా ఏర్పాటుచేశారా, దాంట్లో ఆ వ్యక్తికూడా ఒక Member గా ఉన్నాడా ?

The Hon. Sri T. VISWANATHAM — ఆయన డాంట్లో వున్నాడో లేడో తెలియదు. దాసకి సంబంధించిన భోగట్టా లేదు

Mr. SPEAKER —As the Hon. Minister concerned is absent, questions Nos. 444 and 445 will be taken up on the 12th.

Sri C. V. K. RAO —May I know why the Hon. Minister for Health is absent?

Sri VAVILALA GOPALAKRISHNAIAH —Is it on health grounds? (Laughter)

Sri C. V. K. RAO —May we congratulate the Hon. Minister for being absent on grounds of health? (Laughter)

Complaints against the Foresters of Rapur Taluk, Nellore District

*446 Q.—Sri G. YELLAMANDA REDDI·—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state

(a) whether the Government (i e., the District Forest Officer south) received any complaints against the foresters, for taking bribes from the villagers of Kolappanayudupalli, Galipalem and Nannuru in Rapur taluk, Nellore District;

(b) if so, who those foresters are; and

(c) the action taken thereon?

The Hon. Sri P. THIMMA REDDI:—

(a) & (b) Yes, Sir. Complaints have been received against two foresters.

(c) The complaints were enquired into by the District Forest Officer, Nellore South Division. His report is under the consideration of the Conservator of Forests, Kakinada. Meanwhile the Foresters concerned have been transferred to a different Range.

నెల్లూరు జిల్లా దక్షిణ డివిజనునుంచి కొన్ని complaints వచ్చాయి. వాటిని విచారించడం జరిగింది. కాని వాటికి సరియైన రుజువు దొరకలేదు. అయినా అక్కడ ఉన్న Foresters ను ఇతర చోట్లకు మార్చడం జరిగింది.

Sri G. YELLAMANDA REDDI — అధ్యక్షా, అక్కడ ఈ Foresters విషయంలో ఆ గ్రామ ప్రజలందరు కూడ కావలసిన సాక్ష్యాలు ఇచ్చారు అయినప్పటికినీ, రుజువు దొరకలేదని చెప్పి ఆ Forest Officers ను transfer చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలంతా సాక్ష్యమిస్తే అది సరైంది కాదంటున్నారు ? మరి ఆఫీసర్లను యెందుకు మార్చారు ?

The Hon. Sri P. THIMMA REDDI — గ్రామ ప్రజలు తప్పులు చేస్తూ యుంటారు, మరల దానికి కావలసిన సాక్ష్యాలు కూడ తయారు చేస్తారు. వాటిని ఆధారం చేసుకొని ప్రభుత్వము చర్యతీసుకొనినట్లైతే అసలు ఉద్యోగులు ఉండడానికే వీలుండదు.

Sri M. VEERABHADRAM — ఈ ఆఫీసర్ల మీాద ఇచ్చిన సాక్ష్యాలనుకూడ తీసుకోవడానికి వీలులేదని అన్నారు. అయితే, మరెటువంటి సాక్ష్యాలను తీసుకోగలుగుతారో సెలవిస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI - గంగా రామయ్య అనేటువంటి కమ్యూనిస్టు నాయకుడు తీసుకు వచ్చిన సాక్ష్యము అది. కనుకనే దానిని తీసుకోవడానికి వీలులేదని అన్నాను.

Sri D. DASARATHARAMIAH NAIDU :— కోలప్ప నాయుడు పల్లె, నన్నూరు గ్రామాలలో Foresters లంచాలు తీసుకొంటున్నారని ప్రత్యక్షంగా ఆ రైతులు చాలామంది నాతో చెప్పారు. పిటీషన్లు కూడ ఇచ్చారు. ఆ గ్రామకరణంకూడ చెప్పాడు. అటువంటి సాక్ష్యాలు వుండి కూడ అది రుజువు కాలేదని వారిని ఇంకొక చోటికి మార్చడం జరిగిందన్నారు.

The Hon. Sri P. THIMMA REDDI :— గౌరవ సభ్యుడు వేసిన మరొక ప్రశ్నకూడ దీనికి సంబంధించినది ఉన్నది. దానికి కూడ answer ఇచ్చాను. దీంట్లో గ్రామ కరణముయొక్క సాక్ష్యము తీసుకోలేదు.

Sri K. RAMIAH CHOWDARY :— ప్రజలు ఇచ్చే టటువంటి సాక్ష్యాల మీద ఆధారపడితే ప్రభుత్వము నడవడం కష్టమన్నారు. అయితే ప్రజల కొరకు ప్రభుత్వ మున్నదా, ప్రభుత్వము కొరకు ప్రజలున్నారా అని అడుగు చున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI -అడిమీాకే తెలుసును.

Sri G. YELLAMANDA REDDI:—అధ్యక్షా! ఈగ్రామాలలో ఈ Forest officers విచ్చలవిడిగా పెద్దపెద్దగా లంచాలు అనేకము తీసుకొంటున్నారని ప్రజలు అంటున్నారు. అనేక రుజువులున్నాయి. ఆ విధంగా ప్రజలు చెప్పుకొంటేకూడ వారు ఇచ్చేసాక్ష్యాలు ఆధారంగా తీసుకోవడానికి వీలులేదని చెప్పడం సబబుగా ఉంటుందా ?

The Hon. Sri P. THIMMA REDDI — అడవులలో పెద్ద పెద్ద దొంగతనాలు కూడ జరిగాయని, ఈ విధంగా ప్రజలమీాద ఆఫీసర్లు, ఆఫీసర్లుమీాద ప్రజలు చెప్పడం జరుగుతుంది కనుక ఈ విషయాలను రుజువుచేయడం కష్టం. అంతసులభముగా నమ్మ డానికివీలులేదు.

Sri P. PUNDARIKAKSHACHARYULU — మంత్రిగారు చెప్పుతూ ఇది పూర్తిగా రుజువుకాలేదని చెప్పారు. ఎంతవరకు రుజువైందో ఆ రుజువు వివరాలు తెలియజేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI — గౌరవ సభ్యులు నావద్దకు వచ్చినట్లైతే ఆ వివరాల గురించి చర్చించుకొందాము.

Sri P. GUNNAYYA—అధ్యక్షా! శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోవున్న అడవులలో మేకలు మేపుకోటానికి—

Mr. SPEAKER;—ఇప్పుడు వేసినప్రశ్నకు మీారు చెప్పే దానికి సంబంధం లేదండి. Next question.

Sri P. GUNNAYYA:—Point of order, Sir ఈ విషయంలో అసలు forests కు సంబంధించిన మంత్రిగారే శెలవిచ్చారు. కాబట్టి శ్రీకాకుళం, విశాఖపట్టణజిల్లాలలో వున్న అడవులలో మేకలు మేపుకొనటానికి వెళ్ళినవాళ్ళకు చాలా మందికి, యీా forest ఉద్యోగస్తులు యింట్లో కూర్చుని అక్రమంగా వెయ్యి, రెండువేల రూపాయలు జరి

మానాలు విధించారు. అందువల్ల వాళ్ళు మేకలను మేపుకోటానికి వీలు లేకుండా పోతున్నది. ఈ విషయములో ప్రభుత్వమువారు రైతులు మేకలు మేపుకొనుటకు ఆటంకములను తొలగిస్తామనే హామీ యివ్వాలని కోరుతున్నాను.

(No reply)

Bhimavaram Renigunta Mission Hospital accident near Tirupati

*447 Q.—Sri G. C. KONDAYYA —Will the Hon the Deputy Chief Minister be pleased to state

(a) whether there was Bhimavaram Renigunta Mission Hospital accident on 9 11–'53 at about 3 p.m. near Tirupathi,

(b) the name of the Bus Driver to bus M. D. U. 1867 on that day when the accident took place; and

(c) the name of the owner of the bus ?

The Hon. Sri N SANJEEVA REDDI —

(a) Yes. The accident occured at 3-30 p. m. on 9-11-'53 near mile 29/3 on the Chandragiri—Tirupathi road.

(b) the driver was Sri S. Muniswami of Tirupathi.

(c) the owner of the bus is Sri I. Subrahmanyam Naidu of Tirupathi.

(ఎ) ఈ ప్రమాదము 9–11–'53 తేదీన చంద్రగిరి-తిరుపతి రోడ్డులోని 29/3-వ మైలు సమీపములో సాయంత్రము 3-30 గంటలకు జరిగింది.

(బి) డ్రైవరు పేరు తిరుపతికి చెందిన యస్. మునిస్వామి.

(సి) బస్సు ఓనరు పేరు తిరుపతికి చెందిన ఐ. సుబ్రహ్మణ్యాం నాయుడు.

Sri G. C. KONDAYYA :— ఈ ప్రమాదమువల్ల ఎవరైనా చనిపోయారాండి ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—లేదండి. ఎనిమిది మందికి మాత్రం కొద్దిగా గాయాలు తగిలినవి. వారిని వెంటనే చికిత్సకు తీసుకొని వెళ్ళారు.

Sri C. V. K. RAO —ఆంధ్ర గవర్నమెంటు ఏర్పడ్డతరువాత బస్సు accidents చాలా చురుకుగా జరుగుతున్నవన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా ? ఆ విధంగా accidents జరగకుండా ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI —Accidents జరగడము తక్కువ ఏమీకాలేదు. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వంవారు అప్పుడప్పుడు సరియైన instructions యిస్తూనే వున్నారు కాని యీ బస్సులు, లారీలు నడిపేటప్పుడు బహుశ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డదన్న సంతోషముతో కాబోలు అలా ఉత్సాహపూరితులగుటవల్ల accidents జరగడం సంభవిస్తున్నదని అనుకుంటున్నాను. ఉత్సాహం తగ్గితే లారీలు, బస్సులు సరిగానే నడపబడుతవి. అప్పుడు ప్రమాదాలు వుండవు.

Sri S. NARAYANAPPA :—బస్సులు, లారీలు నడిపేటప్పుడు యిటువంటి ప్రమాదాలు జరిగితే, అప్పుడు ఎవరైనా చనిపోతే, చనిపోయినవారికిగాని, ప్రమాదాలు జరిగినవారికిగాని రక్షణ కొరకు ఏదైనా Compensation ప్రభుత్వం యిస్తుందా ?

The Hon Sri N. SANJEEVA REDDI — ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణకుగాను Compensation వగైరాలు యివ్వవలసి యుంటుంది. నిజమే. కాని యీ accidents విషయంలో మాత్రం ఎనిమిది మందికి కొద్దిగా గాయాలు తగిలినవి. వారు వెంటనే హాస్పిటలుకు తీసుకొని వెళ్ళబడ్డారు. చికిత్సపొందారు. ప్రమాదకరమైన గాయాలు ఏమీ తగలనందున వారు out-patients గానే చికిత్స పొంది వచ్చారు.

Sri PRAGADA KOTAIAH ,—బస్సులకంటే లారీలవల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నవని ప్రభుత్వమునకు తెలుసును. అట్లా ప్రమాదాలు జరుగకుండా ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— లారీలవల్లనే ప్రమాదాలు చాలా జరుగుచున్నవనే సంగతి నేను అంగీకరిస్తున్నాను. గమన వేగానికి సంబంధించిన నిబంధనలను లారీ డ్రైవర్లు ఉల్లంఘించడం జరుగుచున్నది. ఈ లారీలు నడపటానికి కూడా Speed regulations, rules వగైరాలు అన్నీ

వున్నవి. వారు ఏ విధంగా నడిపేది నిన్న నేను వార్తేమకు వచ్చే సందర్భంలోనే తెలుసుకోగలిగాను. పైగా చాలామంది లారీ డ్రైవర్లు లైటు వెయ్యడం ఆర్పడం అనేది లేనేలేదు. తత్ఫలితంగా రోడ్లమీద వెళ్ళే ప్రయాణీకులకు చాలా అసౌకర్యాలు. ప్రమాదాలు జరగడముకూడా కద్దు. యజమానులు అధికలాభాపేక్షతో లారీలను అతివేగంగా నడపడమువల్ల ప్రమాదాలు వస్తున్నవి. అట్లా జరగకుండా, చట్టాన్ని కఠినముగా అమలు జరపటానికి కృషి చేయమని ట్రాఫిక్ ఉద్యోగస్థులకు ప్రభుత్వం వుత్తరువులు యిస్తూ వున్నది.

Dontalı Tank in Nellore Taluk.

*450 Q. Srı K. KRISHNA RAO ,—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state

(a) whether it is a fact that over one half of the sub-merged area of the Dontalı Tank in Nellore Taluk is included in the limits of the Reserve Forest of Dontalı ;

(b) whether any representation from the ryots of Dontalı that the situation in (a) results in a large number of cattle as go to the tank for water, straying into the part of the tank bed - falling within the Reserve Forest limits, are deemed to have committed a breach of forest rules was received ; and

(c) if so the action taken thereon ?

The Hon. Srı P. THIMMA REDDI.—

(a) No, Sir

(b) & (c) The member made a representation in the matter to the Chief Conservator of Forests and a reply was given by the Conservator, Kakınada.

(ఎ) లేదు.

(బి) & (సి) ఈ విషయములో అక్కడి M. L. A. Chief Conservator of Forests కు ఒక representation చేశారు. అందుకు బదులు కాకినాడ కన్సర్వేటరు జవాబు యివ్వడమయినది. ఈ దొంతలి చెరువుగర్భములోని reserve forest కొత్తగా ఏర్పడింది

కాదు కాని, మొదటినుంచిగూడా యిది reserve forest గా వున్నది. పశువులు అక్కడికి వెళ్ళి నీళ్లు త్రాగటానికి ఏవిధమైన అభ్యంతరము లేదు. కేసులు పెట్టినవి యింతవరకు ఏమీలేవు. అందువల్ల చర్య ఏమీ తీసుకోనవసరంలేదు.

Sri K. KRISHNA RAO —ఎండాకాలములో చెరువులోని నీళ్ళు reserve forest ఏరియాలో వుంటున్నందున, పశువులు అక్కడకు వెళ్ళడం సంభవించుచున్నది పశువులు ఆ ఏరియాలోకి వెళ్ళి నప్పుడు ఫారెస్టు వాళ్ళు పట్టుకొని కేసులు పెట్టుతున్నారో, లేదో అది వేరే విషయము. ఫారెస్టువాళ్ళు డబ్బు వసూలు చేస్తున్నారని అక్కడి గ్రామస్థులుచెప్పారు. దానివిషయములో ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

The Hon. Sri P. THIMMA REDDI — సామాన్యంగా నీళ్ళు త్రాగటానికి వెళ్ళిన పశువుల విషయములో కేసులు ఏమీ పెట్ట బడియుండలేదు.

Sri K. KRISHNA RAO —ఇలాంటి ఇబ్బందులు పడేకంటె, అసలు యీ చెరువును రిజర్వుఫారెస్టు ఏరియాలోనుంచి exclude చేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI — దానికి యిప్పుడు అగత్యము కనబడడం లేదు.

Sri T. NAGI REDDI —కేసులు పెట్టటానికి అగత్యము లేకపోతే లేకపోవచ్చు, ఈ Forest department ఉద్యోగస్థుల విషయములో M. L. A. గారు యిచ్చిన పిటీషను విషయములో ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నది !

The Hon. Sri P. THIMMA REDDI :— Forest వారు లంచాలుపుచ్చుకొంటున్నట్లుగా Complaints వచ్చినవి. అడవివున్న కారణముచేత యీకంప్లెయింట్లు వస్తున్నవిగాని, వేరే కారణములు ఏమీకనబడడములేదు.

Sri G. YELLAMANDA REDDI :— చెరువులో సగ భాగముబైట సగభాగము రిజర్వు ఫారెస్టు ఏరియాలో వున్నందువల్ల యిటువంటి యిబ్బందులు కలుగుతున్నవి. ఇటువంటి చిక్కులు లేకుండా ప్రభుత్వం చర్యతీసుకుంటుందా !

The Hon. Sri P. THIMMA REDDI :— ఈ చెరువు ఒకేముక్కగా వుంచితే వుంచవచ్చు. కాని, అప్పటికైనను వచ్చే కంప్లైంట్లు వస్తూనే వుంటవి.

Sri B. SANKARAYYA — పశువులు చెరువులోనికి నీళ్ళు త్రాగటానికి వెళ్ళేటప్పుడు, ఫారెస్టు ఏరియాలోకి వచ్చినవని కేసులు పెట్టుచున్నారని complaints వచ్చినవిగనుక పశువులకు రైతులకు యిబ్బంది కాకుండా complaints కు అవకాశమివ్వకుండా చెరువులో నీళ్ళకువెళ్ళాల్సిన మేరకు ఫారెస్టు ఏరియానుంచి ప్రత్యేకిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI :— ప్రస్తుతానికి లేదు. దానికి అనేక కారణములు వున్నవి. ప్రజలు కోరే ప్రకారము యిటువంటివి ప్రత్యేకించేటట్లైతే, అసలు ఫారెస్టులే వుండటానికి అవకాశముండదు. అట్లాచేస్తే ఫారెస్టు లన్నియు తుడిచిపెట్టినట్లే అవుతుంది. గనక యీ ప్రాంతము రిజర్వు ఫారెస్టునుంచే తీసివేయమని చెప్పడం మంచిది కాదు.

Sri K. KRISHNA RAO — ఈ చెరువు సగభాగము ఫారెస్టు క్రింద వుండడమువల్ల, అసలు ఫారెస్టు బౌండరీరాళ్ళు క్రమంగా జరుపబడి చెరువులోకి క్రమంగా చొచ్చుకొని వస్తూవుండటం చేత ఈ టాంకు పైన అధికారము ఎవరిది అనే విషయము విచారణజరిపి నిర్ణయిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI — మరొక ప్రశ్నగా వేస్తే బాగుంటుంది. ఫారెస్టు ఏరియాలో చెట్లువున్నవి. చెరువు ప్రక్కనే వున్న కారణం చేత వాటి ప్రక్కనే అక్కడక్కడచెట్లు చెరువులోకి వచ్చి మొలచితే, మొలచి యుండవచ్చు. ఇప్పుడు ఆ చెట్లు అన్ని కొట్టించి, చెరువును ప్రత్యేకించడ మనేది సాధ్యమయ్యే పని కాదు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH: చెరువులో సగభాగము ఫారెస్టు ఏరియాలోనూ, సగము బైటవున్నదని అంటున్నారు. ఈ చెరువును పూర్తిగా ఫారెస్టు ఏరియానుంచి ఎందుకు తొలగించకూడదు? అట్లా చేస్తే అక్కడ రైతులకు ఏ విధమైన యిబ్బందులు కలుగవుగదా? ఈ విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri P. THIMMA REDDI :— ఈ చెరువు ప్రక్కనే ఫారెస్టు వుండడమువల్ల, చెట్లు, మొక్కలు వగైరా చెరువు

లోనికి చొచ్చుకొని వచ్చివుండవచ్చు. ఆ కారణముచేత, చెరువును ఫారెస్టు ఏరియానుంచి తొలగించడమనే దానికి అవకాశం లేదు.

Provincialisation of workcharged Establishment in the P W D.

Mr. SPEAKER —On No. 451 Sri M. Rajeswara Rao being absent will any other Member put the question ?

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—I put it on his behalf.

The Hon. Sri N. SANJEEVA REDDI ·—Can any other hon member put the question, unless he is so authorised, though I have no objection to give the answer ?

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ప్రశ్నలు వేసేవారు యింకా ఎవరైనా వున్నారా అని అధ్యక్షులవారు అడిగారు గనుక నేను ప్రశ్న అడిగాను.

The Hon. Sri N, SANJEEVA REDDI :—జవాబు చెప్పటానికి ఏమీ ఆక్షేపణ లేదు. దేనికైనా జవాబు చెబుతాము.

*451 Q.—Sri M. RAJESWARA RAO (put by Sri Vavilala Gopalakrishnaiah) -Will the Hon. the Deputy Chief Minister be pleased to state

(a) whether there is any proposal with the Government to provincialise the workcharged establishment in the Public Works Department; and

(b) if so the qualifications prescribed for the purpose ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The workcharged establishment in the Public Works Department was already provincialised as a temporary measure for a period of two years from 1—2—'51 in the first instance and the further continuance of the scheme has been sanctioned upto 31—1—'55.

(b) The question of issuing rules governing the conditions of service of the workcharged establishment is under consideration.

Complaints against the subordinates of the Forest Department in Nellore District

*454 Q.—Sri D. DASARATHARAMIAH :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state :

(a) whether any complaints regarding the malpractices and harassment caused by the subordinates of the Forest Department in Nellore District have been received; and

(b) If so, the action taken or proposed to be taken in the matter?

The Hon. Sri P THIMMA REDDI :—

(a) Yes, Sir.

(b) The complaints have been referred to the Chief Conservator of Forests, Andhra and his report is awaited.

ఈ ప్రశ్నకు ఇంతకుముందు అడిగిన 450 వ ప్రశ్నకు సంబంధమున్నది. దీని మీద ఇంకా ఏమైనా చర్య తీసుకోవలసివస్తే తీసుకుంటాము.

Sri D DASARADHARAMAIAH — అధ్యక్షా ! ఈ Forest Department ఎక్కువగా రైతులను, ప్రజలను బాధిస్తున్నదనే విషయం మంత్రిగారికి కొంతవరకు తెలుసు. ఇటువంటి పరిస్థితులలో వారిని అక్కడపెట్టి, వారికీ పై అధికారులకు సంబంధం కలిగిన ఆఫీసర్ల చేత ఎన్క్వైరీ జరిపించిన, దాని నిజా నిజాలు ఎట్లా తెలుస్తాయి ? ఈ విషయంలో మంత్రిగారికి, కలెక్టరుగారికి, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుగారికి కూడా వ్రాశాను. వ్రాస్తే ఫారెస్టు కన్సర్వేటర్ ఒకరోజు ఉదయం 8 గంటలకు వచ్చి ఆయనను కలుసుకోమని అడిగారు. Short notice అయింది కాబట్టి నేను రావడానికి వీలుకాదని చెప్పాను. దానిమీద enquiry చేసి దానిలో తప్పు ఎవరిదో తెలుసుకొని ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ?

The Hon. Sri P. THIMMA REDDI —ఈ forest లకు సంబంధించి వచ్చే complaints విషయంలో సిబ్బందిచేసే తప్పులను గురించి ఉద్యోగస్తులు శ్రద్ధ తీసుకుంటారు. కాని

వాళ్ళు పోయి ఆఫీసర్లను ఆశ్రయించడంవల్ల కొన్ని ఇబ్బందులు కలుగుతుంటాయి. ఈ Department కు రైతులకు మధ్య ఉన్న ఇబ్బందులను తొలగించ డానికి ఈ మధ్యనే నెల్లూరులో ఒక conference పెట్టారు. ఈ విషయాలన్నీ అందులో చర్చించారు.

Sri D. DASARADHARAMAIAH —ప్రభుత్వంలో ఉన్నటువంటి departments అన్నీకూడా ప్రజాశ్రేయస్సుకొరకుఉన్నాయి. అదినిజమే. కాని ఇప్పుడున్న ఇబ్బందులను తొలగించి department ను చక్కచేయ డానికి గాను ప్రత్యేకంగా అనఫిషియల్ కమిటీ వేసి రైతులకు, ప్రజలకు మేలుచేస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI —ఈ అనఫీషియల్ కమిటీని వేయవలసిన అగత్యమేమీ కనిపించడం లేదు. ఏమైనా కొద్ది కొద్ది లోపాలుంటే వాటిని సర్దుబాటు చేస్తే ఇటువంటి వేమీ ఉండవనుకొంటాను.

Sri V. SRI KRISHNA :—ఫారెస్టు ఉద్యోగుల అక్రమచర్యల గురించి అర్జీలు వచ్చినపుడు వాటిపైన ఆయా గ్రామస్థులు ప్రభుత్వపక్ష సభ్యులు, ప్రతిపక్షంవారు సాక్ష్యమిచ్చి నట్లైతే, ఎటువంటి political bias లేకుండా ప్రభుత్వంవారు చర్య తీసుకుంటారా?

The Hon. Sri P. THIMMA REDDI :— అది reserve forest గా ఉండాలనీ reserve forest గా లేకుండా ఉంటే బాగుంటుందనీ రెండు పక్షాలుగా కూడా చెప్పేవారుండవచ్చును. ఉద్యోగస్థులలో లంచగొండి తనం ఉందీ అంటే వాళ్ళను తీసి వేస్తే మళ్ళీ అంతమందినీ ఆ స్థానాల్లో వేయవలసి వస్తుంది.

Sri S. VEMIAH:—అధ్యక్షా, ఇలాటి complaints రావడానికి కారణం గ్రామాల్లో గ్రేజింగ్ పరిమిట్సు ఎక్కువగా లేక పోవడమే. ఇక మీదనైనా పశువులుండే వారందరికీ కూడా గ్రేజింగ్ పర్మిట్లు ఇస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI :- అడవి విస్తీర్ణ పరిమితినిబట్టి ఇన్ని పెర్మిట్స్ ఇవ్వాలని ఉంది. కాబట్టి సంపూర్ణంగా అక్కడున్న పశువులన్నిటికీ పెర్మిట్స్ ఇవ్వడానికి వీలుండదు.

Sri T. N. VENKATASUBBA REDDI శ్రీ వేమయ్యగారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్తూ పరిమితి ఎక్కువగా లేకపోతే ఎక్కువ పశువులను మేపుకోడానికి పెర్మిట్స్ ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. అది వాస్తవమే. పెర్మిట్స్ ఉన్నా లేకపోయినా గ్రామాల్లో ఉన్నటువంటి పశువులన్నీ అడవుల్లోనే మేస్తున్నాయి. కాబట్టి ఇది గమనించి గ్రామాల్లో ఉన్నటువంటి పశువులను అన్నీ కూడా అడవుల్లో మేపుకోడానికి అవకాశం ఇస్తారని ఆశించవచ్చునా ?

The Hon. Sri P. THIMMA REDDI — పెర్మిట్స్ లేకుండా పశువులను మేపుకుంటున్నట్లు చెప్పారు. ఎక్కడైనా సరే పెర్మిట్లు లేకుండా పశువులను మేపుతున్నట్లయితే దాన్ని గురించి చర్య తీసుకుంటాము.

Sri S. VEMIAH — పెర్మిట్లు ఇచ్చినా ఇవ్వకపోయినా పశువులన్నీ కూడా అడవుల్లోకి పోతున్నాయి. అందుచేత అన్ని పశువులకుకూడా పర్మిట్లు ఇస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI.— ఎక్కడైనా permits లేకుండా పశువులు మేస్తుంటే పశువులకు అడవులకు కూడా అక్కడున్నవారే జవాబుదారీ కావచ్చు.

Sri S. VEMIAH — ఈ పెర్మిట్లను ఇవ్వడంవల్ల పశువులను మేపుకోవచ్చు. అడవులనూ బాగుచేసుకో వచ్చును కదా ?

The Hon. Sri P. THIMMA REDDI — అది అంతసులభం గాను, శాస్త్రబద్ధంగానూ జరిగేపని కాదు.

Sri M. VENKATASUBBA REDDI — రైతులకు కావలసిన గడ్డి కంప మొదలైనవి వారు తెచ్చుకోడానికి తగిన వసతులు కలిగిస్తే ఈ ఫారెస్టు డిపార్టుమెంటులో ఈ విధంగా లంచగొండి తనానికి వీలుండేది కాదు. కాబట్టి రైతులకు కావలసిన విధంగా ఫారెస్టు ఆక్టును మార్పు చేయడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :— అవసరమైన మార్పులు చేయడానికి ప్రయత్నిస్తాం.

Sri D. DASARADHARAMAIAH — కొన్ని నిర్ధారణమైన ఎల్లిగేషన్స్ ఫారెస్టు డిపార్టుమెంట్ వారి మీద మేము చేశాం. దానిమీద విచారణ జరిగిందని చెప్పారు. కాని విచారణ ఏమీ జరగలేదని నేను చెప్తున్నాను. విచారణ చేసినప్పుడు ప్రజలు భయపడి సాక్ష్యం సరిగా ఇచ్చి ఉండకపోవచ్చు. అందుచేత అన్ అఫీషియల్ కమిటీ ఒకదాన్ని వేసి డిపార్టుమెంట్‌లో కరప్షన్ లేకుండా బాగు చేస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI ,— ఈ అనఫీషియల్ కమిటీవేస్తే సంపూర్ణంగా న్యాయం జరుగుతుందని విశ్వసించడానికి వీలులేదు. Corruption తగ్గించడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తాం.

Sri K. VEERANNA PADAL — ట్రైబల్ ఏరియాస్‌లో భగవంతుడు పుట్టించిన అడవులు ఫారెస్టు డిపార్టుమెంటువారు కొట్టించి అమ్ముకోడానికా ? లేక ఈ ఏజెన్సీ ప్రజల అభివృద్ధికి రబ్బరు వగైరాల తోటలు పెంచుటకు ఫారెస్టు డిపార్టు మెంట్ ఏమైనా ఆలోచిస్తుందా ?

The Hon. Sri P. THIMMA REDDI — ఆలోచిస్తుంది.

Sri B. SANKARAYYA.— ఇప్పుడు ఆ ఆఫీసరుపైన జరిపిన విచారణ కొంతవరకు రుజువయినదని, కొంతవరకు రుజువు కాలేదని చెప్పారు. అది ఎంతవరకు రుజువైందో చెప్పుమని అడుగుతున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI .— ఎంతవరకు రుజువైందని అడిగితే, ఒకసారి 4 వందల చిల్లరని మరొకసారి 3 వందల చిల్లరని చెప్పారు. అందుచేత అది ఎంతవరకు నిజమైనది నమ్మడానికి వీలుకాలేదు.

Sri M. VEERABHADRAM .— ఇటువంటి నేరారోపణ జరిగిన వ్యక్తిని విచారణ చేయడంలో ఆలస్యానికి కారణం ఏమిటో తెలియచేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :—విచారణప్పుడు నేరం ఆరోపించినవారు అక్కడకు రారు.

Sri PRAGADA KOTAIAH — ఇటువంటి corruption వ్యవహారాల్లో విచారణ చేయడానికి Departmental Heads ను కాక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయగలరా ?

The Hon. Sri P. THIMMA REDDI —అందువల్లఎక్కువ న్యాయం జరుగుతుందని అనుకోను.

Arrear Demand of Land Revenue writen off in the Estates of Visakhapatnam District

*455 Q.—Sri K. KRISHNA RAO —Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) the names of the Estates in Visakhapatnam District in which arrear demand of Land Revenue for Fasli 1360, was written off to the extent of Rs. 4,68,054 and the amount written off in the case of each estate;

(b) the steps taken by the Government for the recovery of the amounts in (a) and the reasons for writing off the amounts in each case; and

(c) the steps taken by the Government to see that the benefit of the write off extended in (a) to the proprietors of the Estates was passed on to the ryots in the area of the Estates concerned?

The Hon. Sri K. KOTI REDDI.—

(a) The entire amount of Rs. 4,68,053-6-1 shown as written off in the Revised D. C. B. Statement for Fasil 1360 was the amount of Peshkush relating to the Vizianagram Estate.

(b) The Estate was taken over on 7—9—'49, in Fasli 1359 by virtue of Section 57 of the Estates Abolition Act, the Peshkush in respect of the estate ceased to accrue for Fasli 1359. But, as the peshkush amount was erroneously included in the demand, for Fasli 1359 it was written off in the succeeding Fasli, 1360.

(c) No benefit had resulted to the land-holder, and the question of passing on the benefit to the ryots does not arise.

3

Sri K. KRISHNA RAO :—అయితే ఇది clerical error అని, అంటారన్న మాట, అంటే గుమాస్తాచేసిన mistake అన్న మాట. అది clerical error అయితే ఆ 4 లక్షల పైచిల్లర Land Revenue arear demand ను 1360-వ ఫసలీకి ఎలాగ, ఏ విధంగా write off చేసివేయడం జరిగింది ? 1360-వ ఫసలీలో దీనిని write off చేయడం జరిగింది. ఇది clerical error అయినట్లైతే ఈ arears ను ఏ విధంగా write off చేయడమైనది. అంటే దీనిని Board of Revenue, Revenue Officers, Revenue Department లోని I. C. S. Officers యీ క్లెరికల్ error ను కనుక్కోకుండా సంవత్సరాల తరబడి జరుగుతున్నదా ? ఈ విషయమై ఏమి చర్య తీసుకున్నారనేది నేను అడుగుతున్నాను. అయినా ఇది clerical mistake అయితే ఎలా దానిని write off చేయవచ్చు అని నా ప్రశ్న.

The Hon. Sri K. KOTI REDDI —అదేమీ లేదు. తమరు చెప్పినట్లేమీ లేదు. పుస్తకములలో నేనే చూశాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU.—పేష్కష్ ను remit చేయడములో దీనిపైన రావలసిన arrears గురించి ప్రభుత్వం ఏమిచేసిందండీ ? పేష్కష్ మీద మదింపు గురించి, District Boards గురించి, వాటికి సంబంధించిన మదింపు విషయంలో ప్రభుత్వం ఏమిచేశారండీ ?

(No reply)

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—Write off చేశామని అన్నారు. అలాగ ఎన్ని లక్షలు వరకు write off చేయవచ్చును. ఎన్నిలక్షలవరకైనా write off చేయవచ్చునా ?

The Hon. Sri K. KOTI REDDI:— ఈ సంవత్సరము write off చేయడం విషయమై కనుక్కున్నాను. అది clerical mistake అని కనుకున్నాము. ఇదివరలో ఏ సంవత్సరములోను ఒక దమ్మిడీకూడా write off చేయడమనేదే జరగలేదు. ఈ సంవత్సరము కూడా ఒక దమ్మిడీ కూడా write off చేయలేదు. ఇది కేవలం office mistake వల్ల ఎక్కువ figures రావడం, అందువల్ల ఆఎక్కువగా ఉన్న వాటిని

ఈ సంవత్సరం write off చేయడం జరిగింది. అంతే కాని నిజంగా రావలసిన arrears ను write off చేయలేదు.

Sri M. VEERABHADRAM.— ఇది clerical error అని కృష్ణారావుగారు ప్రశ్న వేసిన తరువాతనే గవర్నమెంట్ కనుక్కున్నారా అండీ ?

The Hon. Sri K. KOTI REDDI —ముందే మేము కనుక్కున్నాము. ఇది, clerical error అని, office గుమాస్తా mistake అని మేము ముందే కనుక్కున్నామండీ.

Sri K. KRISHNA RAO — ఇది సాధారణంగా ఎలా సంభవిస్తుంది ? ఒక సంవత్సరము యిచ్చిన figures ను next year revise చేశారు. ఈ figures revise చేసిన తరువాత body of the report లో కూడా ఉన్నది. నేను చూశాను. ఈ విధంగా revised figures యిచ్చిన తరువాతనే write off చేశామనికూడా body of the report లో ఉన్నది. ఒక సంవత్సరము యిచ్చి రెండవ సంవత్సరము revise చేసిన తర్వాత కూడా యీ clerical error ఎట్లా ఉంటుంది ? ఇది clerical error అయి నప్పుడు figures ను revise చేసినా కూడా వాటిని మీరు మరల body of the report లో అవే figures యిచ్చి write off చేసినట్లు ఎలా పెట్టియుంటారు ? Clerical error అయితే revised figures లో కూడా యిది ఎట్లా వచ్చింది. Body of the report లో అయితే ఆ arrears ను దాదాపు 4 లక్షలకు పైచిల్లర మొత్తాన్ని write off చేశామన్నారు. అది ఎట్లా జరిగింది ? ఆ revised figure లో ఈ మొత్తము ఎలా వచ్చింది ?

The Hon. Sri K. KOTI REDDI :—1359 వ ఫసలి figures తయారు చేయడంలో office లో mistake జరిగింది. అందువల్ల ఆ 1359 వ ఫసలీ arrears మొత్తం 1360 ఫసలీ సంవత్సరానికి వసూలు చేయకుండా write off చేయబడ్డది. ఇంతేకాని వేరే ఏమీలేదు. ఒక దమ్మిడీనికూడా అనవసరంగా write off చేయలేదు.

Sri K. RAJAGOPALA RAO :— అని write off చేశామంటున్నారు. అయితే ఏ basis మీద దానిని write off చేశారో చెబుతారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఆ విషయం గురించి కనుక్కొంటాను.

Sri K. RAJAGOPALA RAO — ప్రతి ప్రశ్నకు కనుక్కొంటాను, కనుక్కొంటాను అని సమాధానం యిస్తున్నారేకాని definite reply మాత్రం యివ్వడంలేదు. ముందుగానే అన్నీ కనుక్కొని చెప్పాలి. అలాగ చెప్పడంలేదు. తమరు జవాబులు సరిగా చెప్పించాలని కోరుతున్నాను.

Sri T. NAGI REDDI — ఒక మొత్తం పొరపాటున తప్పితే మామూలుగా "అది పొరపాటు దానిని తొలగిస్తున్నామనో, సరిజేస్తున్నామనో report లలో వేస్తారు. అట్లా కాకుండా దీనిని write off చేస్తున్నాను, యివ్వవలసిన మొత్తములను write off చేస్తున్నాము, అని అంటున్నారు. అందులోనూ 3 సంవత్సరముల అనంతరం ఈ రావలసిన మొత్తాన్ని write off చేస్తున్నామని అంటున్నారే, దీనిని 3 సంవత్సరముల అనంతరం write off చేయడంలోగల గూడార్థం ఏమిటో తెలియ జేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— I do not follow. Will the hon. Member please repeat the question.

Sri T. NAGI REDDI :— 3 సంవత్సరముల తరువాత 1359 ఫసలీలోని ఈ మొత్తాన్ని చేర్చవలసి యున్నప్పుడు ; దానిని వసూలు చేయనవసరం లేకుండా write off చేస్తున్నారు. ఎట్లా దీనిని write off చేశారు ? ఇది clerical mistake అయినప్పుడు దానినిగురించి రిపోర్టులో, అది పొరపాటు దీనిని తొలగించు తున్నామని కాని, సరిచేస్తున్నామనికాని తెలియజేయాలి. కాని దీనిని write off చేయ కూడదు. ఇలా write off చేయుడంలో ఉన్న గూడార్థ మేమిటి అని నా ప్రశ్న.

The Hon. Sri K. KOTI REDDI — ఇంతకు ముందు ఇటువంటి మొత్తాలు గవర్నమెంట్ కు రావలసి వున్నపుడు వాటిని write off చేయుడం జరగలేదు. ఇప్పుడు 1359 వ ఫసలీలో

రు. 4 లక్షల చిల్లర మొత్తం arrears గవర్నమెంట్‌కు due ఉన్నట్లు అంకెలు చూపబడినవి. అది కేవలం clerical error వల్ల కాని, office mistake వల్ల కాని జరిగి యున్నది. అందువల్ల దానిని వారు 1360 వ ఫసలీకి గవర్నమెంట్‌కు చెల్లించనవసరంలేదు. అందువల్ల దానిని write off చేయడమైనది. కేవలం ఆఫీసులో వచ్చిన ఈ పొరపాటు వల్లనే దీనిని 1360 వ ఫసలీలో write off చేయవలసి వచ్చింది.

Sri T. NAGI REDDI — ఈ సంగతి ఆ report లో రాయకుండా ఈ మొత్తాన్ని మేము write off జేస్తున్నాము అని వ్రాయడం జరిగింది. ఆ పొరపాటు జరిగినట్లైతే దానిని తొలగించుతున్నామని, సరిచేస్తున్నామని చెప్పకుండా దానిని write off చేస్తున్నామని ఆ రిపోర్టులో ప్రకటించారు. ఆ విధంగా చేయవచ్చునా ?

The Hon. Sri K. KOTI REDDI — ఈ విధంగా ప్రశ్న రాదను కొంటున్నాను.

Sri B. SANKARAYYA — గవర్నమెంట్‌కు రావలసినటువంటి 4 లక్షల పై మొత్తాన్ని write off చేస్తున్నామని వ్రాశారు. దీన్ని గురించి చెప్తూ ఈ మొత్తమునకు సంబంధించిన ఈ అంకె పొరపాటున పడింది అన్నారు. అలాంటప్పుడు ఈ రిపోర్టులో రైట్ ఆఫ్ అనే పదాన్ని తొలగించుతున్నామని ఈ అంకెలు పొరపాటని వ్రాయిస్తారా ?

(No reply)

Mr SPEAKER .— Next question.

Sri K. RAJAGOPALA RAO — అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. కనుక దీనిపై ఇంకా supplementary questions వేయుటకు అనుమతి నివ్వాలని కోరుతున్నాను.

Mr. SPEAKER :— మీరు ఎన్ని ప్రశ్నలడిగినా ఆయన కనుక్కుంటాము అని మాత్రమే సమాధానం యిస్తూంటారు. అందువల్ల ఇంకా supplementary questions వేసి ప్రయోజనం లేదనుకుంటాను. Next Question.

Mr. SPEAKER —If I allow 20 or 30 questions, there will be a point of order after the 29th question. That is the difficulty. That I will not allow.

Arrear demand of cess on permanently settled estates written off in Visakhapatnam District

456 Q.—Sri K. KRISHNA RAO:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state.

(a) the name of the estates in Visakhapatnam District in which arrear demand of cess on permanently settled estates for fasli 1360 was written off to the extent of Rs. 3,57,604 and the amount written off in the case of each estate,

(b) the steps taken by the Government for the recovery of the amounts in (a) and the reasons for writing off the amounts in each case;

(c) the steps taken by the Government to see that the benefit of the write off extended in (a) to the proprietors of the estates was passed on to the ryots in the area of the estates concerned;

(d) whether the District Board, Visakhapatnam was consulted in the matter of writing off arrear cess due to it in (a), and

(e) if so, what its view was and the steps the Government took to compensate the District Board, Visakhapatnam for the loss of income sustained by it due to the write off?

The Hon. Sri K. KOTI REDDI.—

(a) The entire amount of Rs. 3,57,604-6-8 shown as written off in the Revised D.C.B. statement for Fasli 1360 represents cesses relating to the Vizianagram Estate.

(b) The estate was taken over on 7—9—'49 and consequently no amount on account of cesses was payable for Fasli 1359. The amount having been included in the demand for Fasli 1359 erroneously was later expunged from the demand in Fasli 1360.

(c) No benefit has resulted to the land-holder, and the question of passing on the benefit to the ryots does not therefore arise.

(d) There was no necessity to consult the District Board for the write off, as the demand was erroneous.

(e) There was no loss of income to the District Board, and the question of compensating the District Board does not therefore arise.

Sri K. KRISHNA RAO — అధ్యక్షా, భూమిపన్ను 4 లక్షలు అని చెప్పారు. భూమిపన్ను ప్రతి రూపాయకు 0-2-0 సెస్సు వుంటుంది. అందువల్ల 4 లక్షల పన్నుకు 50 వేలు సెస్సు వుండవలసినది. 4 లక్షల 68 వేలు భూమిపన్ను అయినపుడు 3 లక్షల 57 వేలు సెస్సు ఎట్లావచ్చింది. ఇది మీరు నిజంగా mistake అనుకుంటే భూమి పన్నుకు $\frac{1}{8}$ సెస్సు వుండాలికదా. ఇది ఏవిధంగా reconcile చేస్తారు.

The Hon. Sri K. KOTI REDDI :— క్రిష్ణారావుగారు District Board Act బాగా చదవలేదు అనుకుంటా. సెస్సు పేష్కస్సుపై వేయరు. Land Revenue income పైన వేస్తారు. అందువల్ల చాలహెచ్చుగావస్తుంది. దానిపై వేశారు. అందుచేత 3 లక్షలు వచ్చింది.

Sri T. NAGI REDDI :—అధ్యక్షా, పైన జవాబు చెప్పినప్పుడు written off అన్నారు. క్రింద జవాబు చెప్పడంలో expunge అంటున్నారు. ఈ రెండింటిలో written off సత్యమో, లేక expunge సత్యమో దీనిలోని సత్యాసత్యములను తెలియచేస్తారా?

The Hon Sri K. KOTI REDDI :— రెండూ ఒకటేనని అర్థం చేసుకోమని చెబుతున్నాను.

Arrear demad of permanently Settled Lnnd Revenue written off in the Estates of Srikakulam District.

*457 Q-Sri K. KRISHNA RAO :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state·

(a) the names of the Estates in Srikakulam District, in which arrear demand of permanently settled Land Revenue for fasli 1361, was written off to the extent of Rs. 1,17,432/- and the amount so written off in the case of each estate;

(b) the steps taken by the Government for the recovery of the amounts in (a) and the reasons for writing off the amounts in each case; and

(c) the steps taken by the Government to see that the benefit of the write of extended in (a) to the Proprietors of the Estates, was passed on to the ryots in the area of the Estates concerned?

The Hon. Sri K. KOTI REDDI —

(a) to (c) No arrears of land revenue demand for Fasli 1361 were written off in respect of any of the permanently settled estates in Srikakulam District.

Sri K. KRISHNA RAO — Land revnue statistics, లోని అంకెలనే నేను ఇచ్చాను.

The Hon. Sri KOTI REDDI — ఈ mistake ఎట్లా commit చేశారో చెప్పాను. Collector యిచ్చిన సమాధానంపై base చేసి అన్నరు వున్నది.

Sri K. RAJAGOPALA RAO — అధ్యక్షా! ఈ మూడు ప్రశ్నలు విజయనగరము సంస్థానానికి సంబంధించినవే. అందుచేత ఏదో కుంభకోణం వుందని సభ్యులకు అనుమానం వేస్తోంది. ఎందుకలా జరిగిందో జాగ్రత్తగా పరిశీలిస్తారా?

The Hon. Sri K. KOTI REDDI:—ఎలాంటి అనుమానాలు లేకుండా విచారిస్తాము.

Sri P. V. R. GAJAPATHI RAJU.—Mr. Speaker I would like to answer this question on behalf of Mr. K. Koti Reddi. (Laughter.) As a personal explanation I would like to take this opportunity to say that the usual method is to fix the tax when the budget estimate is being taken into account in March of the particular year. In this particular instance, the zamindars were informed in September to omit the revenue demand estimate arrived at in March of that year, that is, Fasli 1359. Therefore the plus figure must be balanced against the minus figure. Some process takes place when you have to adjust the figures

for fasli 1360. There is no question of the Vizianagaram estate being called upon to pay any peishkush after September 1949. In theory it collects no money and therefore it can pay no taxes. My friend has used the expression "Political Propaganda" perhaps that is his way.

Sri K. RAJAGOPALA RAO—ఈ 3 ప్రశ్నలు వివరంగా చెప్పాలనడంలో political motive ఏమీలేదని మనవి చేస్తున్నాను.

Sri T. NAGI REDDI—Explanation బాగానే వుంది. అయితే ఇంతమాత్రం ప్రభుత్వానికి తెలియక 1359 వ ఫసలీలో జరిగిన యీ విషయాన్ని 3 సంవత్సరముల తరువాత write off చేశామని అనడం విచిత్రం. కొన్ని లక్షలకు సంబంధించిన విషయం యిది. ప్రభుత్వానికి లక్షలాది ధనం సముద్రంలో నీటిబొట్టువలె ఉంటుందా అని అడుగుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI—అది mistake అనుకోండి.

Sri T. NAGI REDDI.—ఒకటికాదు. 3 సార్లు జరిగినది.

The Hon. Sri K. KOTI REDDI—సంవత్సరము మొట్ట మొదటి సెప్టెంబరులో ఎస్టేట్సు తీసుకొన్నారు. అంతకుపూర్వం ఎస్టిమేట్లు prepare చేసి వుంటారు. అందుచేత mistake జరిగింది. గొప్ప ప్రమాదం ఏమీలేదు.

Sri T. NAGI REDDI—రాజాగారు చెప్పినదే మంత్రిగారు పునశ్చరణం చేయడం సంతోషం. రిపోర్టులు వచ్చునప్పటికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. రెవెన్యూ బోర్డుకు అర్థంకాక యీ మొత్తాన్నంతా write off చేసినదా ? లేక లెక్కల పొరపాటువల్ల చేసినదా ? అర్థం కాలేదు. Write off చేసేటప్పుడు ఏకారణం చేత చేశారో వ్రాస్తారు. కొన్ని లక్షలకు సంబంధించిన విషయం యిది కాబట్టి చిన్న విషయం కాదు.

The Hon. Sri K. KOTI REDDI—Write off చేయడంలో ప్రమాదం ఏమిటో తెలియడంలేదు. ఇదివరకు mistake వల్ల వసూలు కానవసరం లేనిది చేర్చడంవల్ల write off చేశారు.

అంతేగాని దీనివల్ల జమీందారుకు వచ్చిన లాభంలేదు. ప్రభుత్వానికి వచ్చిన నష్టంలేదు.

Sri T. NAGI REDDI — ఒక కంపెనీలో నష్టం వస్తున్నప్పుడు అటువంటి దానిని write off చేస్తారు. Write off చేసినప్పుడు ఏ కారణంవల్ల write off చేశారో రిపోర్టులో వ్రాస్తారు. ఇది write off కు వున్న ప్రత్యేకమైన అర్థం. దీనిని యిప్పటికైనా మంత్రిగారు తెలిసికొని write off ఎందుకు చేశారో లేక ఎందుకు తొలగించారో write off అర్థం ఇచ్చినట్లు ఎందుకు వ్రాశారో చెప్పవలెనని కోరుతున్నాను.

The Hon Sri K. KOTI REDDI - కలెక్టరు రివెన్యూబోర్డుకు పంపిన దానిని బట్టి యిది జరిగింది. జమీందారుకు దీనిలో యేమీ లాభంలేదు.

Sri K. KRISHNA RAO — ఈ ప్రశ్న 1952 లో వేశాము. దానిని renew చేయగా, చేయగా ఇప్పటికి అవకాశం వచ్చింది. 1952 లో జవాబురాలేదు. అందుచేత అనుమానం పడడానికి అవకాశం వున్నది. దీనిని గురించి మేము జాగ్రత్తగా administration report లను పరిశీలించవలసిన అవసరం వున్నది కాబట్టి తరువాత ప్రశ్న అయిన 458 వ ప్రశ్నను రేపటికి వాయిదా వేయవలసినదని Speaker గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా study చేస్తేగాని supplementary questions వేయడానికి వీలులేదు కాబట్టి రేపటిరోజుకు యీ 458 ప్రశ్న వాయిదా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

The Hon. Sri K. KOTI REDDI — Government administration reports అనేవి public reports. అవేకాకుండా confidential reports కూడా చూపించడానికి సంతోషపూర్వకంగా సిద్ధంగా వున్నాము.

Mr. SPEAKER :— Question No. 458 will go to to-morrow (11—5—54). Question No. 459 will be postponed to 12th on account of the absence of Hon. Minister.

Fruit Marketing Board in Rajampet Taluk.

* 460 Q—Sri P. NARASIMHA REDDI :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether there are any proposals to establish a Fruit Marketing Board and a cold storage plant for oranges, mangoes etc., in Rajampet Taluk to begin with, and

(b) if so, the action taken thereon?

The Hon. Sri P. THIMMA REDDI —

(a) The question of establishing a Fruit Marketing Board for citrus fruits in Cuddapah District is under examination. There is no proposal to establish a cold storage plant for oranges, mangoes etc., in Rajampet Taluk.

(b) Does not arise

అధ్యక్షా! ఈ ప్రశ్నకు సంబంధించినదే 1953 డిశెంబరులో ప్రభుత్వానికి ఒక మెమోరాండం అందజేసినారు. దానిలో కడప జిల్లాలో నారింజ, నిమ్మతోటలు విస్తారంగా ఉండడంవల్ల అక్కడ ఒక Fruit Marketing Board ఏర్పాటుచేస్తే బాగుంటుందని కోరినారు. ప్రభుత్వం ఆ ఒక్క జిల్లాలోనే కాకుండా, పళ్ళు విస్తారంగా పండే అన్ని జిల్లాలలో కూడా ఈ విషయమై ఆలోచిస్తోంది. సాధ్యమైనంత త్వరలోనే అట్టి Fruit Marketing Board పెట్టుటకు యోచన చేస్తూఉన్నది పళ్ళ వ్యాపారంలో బస్తీలోయున్న పెద్దవ్యాపారస్థులే సరుకంతా కొనివేస్తున్నారు, కొంతమంది ఏజంట్లు పళ్ళవ్యాపారం తమ చేతులలో పెట్టుకున్నారు. ఈ వ్యాపారం సరిగా జరగాలంటే, తోటలు పెంచే రైతులకు సరియైన ధర రావాలంటే, Fruit Marketing Board చాలాఅవసరం. Fruit Marketing Board ద్వారా అవసరమైన వేగన్లు తెచ్చుకొనుటకు, పళ్ళు ఎగుమతి బాగుగా జరుగుటకు, పళ్ళు వేగన్లలో పంపేటప్పుడు చెడిపోకుండా వేగన్లు ప్రత్యేకమైన పద్ధతులలో తయారు చేయించుటకు, ప్రభుత్వానికి సలహా ఇచ్చుటకు ఉపయోగపడుతుంది. అందువల్ల Fruit Marketing Board త్వరలో స్థాపించ బడుతుంది. Cold storage plant గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయుటకు ప్రస్తుతం వీలులేదు.

Sri S. VEMIAH.—Marketing Society లు ఏ ఏ జిల్లాలలో పెట్ట డానికి వీలవుతుందో సెలవిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI — ఆంధ్రదేశం ముఖ్యంగా వ్యవసాయం మీదనే ఆధారపడడం కాకుండా, కొన్ని జిల్లాలలో సమృద్ధిగా పళ్ళు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. పళ్ళు సరియైన పద్ధతులలో మార్కెటుచేసి విదేశాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం త్వరలో పూనుకుంటుంది.

Raja Sri SAGI SURYANARAYANA RAJU — మావిశాఖపట్టణంజిల్లాలో మామిడితోటలు ఉపద్రంగా ఉన్నవి. ఐనప్పటికీ మార్కెటింగు సరిగా జరగడంలేదు. మార్కెటింగు facilities సరిగా కల్గజేయుటకు ప్రభుత్వంవారు తగు ఏర్పాట్లు చేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI — ఒక్క విశాఖపట్టణం జిల్లాలోనేకాదు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, క్రిష్ణా, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప కర్నూలు మొత్తం ఈన్ని జిల్లాలలోనూ చాల రుచియైనపండ్లు బ్రహ్మాండంగా తయారవుతున్నాయి. వాటి అమ్మకానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుంటోంది.

Sri P. NARASIMHA REDDI — మామిడి పండ్లకు ఇంగ్లండులో ఇటీవల కొద్దిగా మార్కెట్ ఉన్నదని తెలుస్తోంది. Fruit Marketing Board ఏర్పాటుచేసి ఇంకా హెచ్చుగా market ఏర్పడేలాగు facilities కల్గచేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI — ఇంగ్లండులోనే కాదండి, France, Holland మొదలైన పాశ్చాత్య దేశాలలోనూ, తూర్పున Hong-Kong, సింగపూరు బర్మా మొదలైన ప్రదేశాలలోనూ ప్రత్యేకమైన demand ఉన్నది. ఈ మధ్య భారతప్రభుత్వానికి చీనీ పండ్లకు బర్మాలో అమ్మడానికి మంచి అవకాశమున్నదని నేను తెలియజేస్తే చీనీ పండ్లకే కాదు, మిగతాపండ్లకుకూడా ఉన్నదనీ సలహాఇచ్చారు. మామిడిపండ్లు ఇతర దేశాలకు పోతూనేఉన్నవి. నాలుగు మిలియన్ల పండ్లు పాశ్చాత్య దేశాలకు పోయినవి. సింగపూరుకు steamer loads పళ్ళు పోయినవని విన్నాను. Marketing facilities వృద్ధిచేయుటకు తగుమైనచర్య ప్రభుత్వంతప్పకుండా తీసుకుంటుంది.

Sri K. V. RAMESAM :—విశాఖపట్టణం జిల్లాలో విశేషంగా మామిడిపండ్లు పండుతున్నాయని రాజుగారు చెప్పారు. ఈ పండ్లు మాగి పోయి ప్రొడ్యూసర్లకు నష్టం వస్తోన్న సంగతి ప్రభుత్వానికి తెలుసును. అందువల్ల cold storage అవకాశాలు కల్గించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రిగారు చెప్పారు. త్వరలో Marketing Board ఏర్పడి ఎగుమతులు హెచ్చుతాయి కనుక పళ్లు preserve చేయడానికి అవకాశం కల్పిస్తే ఈ జిల్లాలో ఆ వ్యాపారంపై ఆధారపడిన వారికి లాభంకల్గుతుంది. చాలామంది ఉత్పత్తిదారులకు లాభంకల్గుతుంది. ఈ విషయమై శ్రద్ధతీసుకోవడం అవసరమని మనవిచేస్తున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI — ప్రభుత్వం అటువంటి facilities కల్గజేయడానికి సిద్ధంగా యున్నది. విశాఖపట్టణం మామిడిపళ్ళను గురించి చెబుతున్నారు కాబట్టి విశాఖపట్టణం మామిడిపళ్ళు ఎసెంబ్లీ సభ్యులకు తినిపించి ఎంత రుచిగా ఉంటాయో తెలియజేస్తే బాగుంటుందని మనవి.

Sri G. NAGABHUSHANAM Is the Government considering the question of subsidising the mango growing as an industry for exporting the same for foreign countries ?

The Hon. Sri P. THIMMA REDDI —దానికి subsidy అక్కర్లేదు. ఇతర దేశాలకు పోవడానికి అవకాశం ఇస్తే, ఆ మామిడిపళ్ళే గవర్నమెంటుకు సబ్సిడీ వచ్చేటట్లు చూస్తాయి.

Sri S. NARAYANAPPA — ఫలములు విదేశాలకు పంపే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఆ ఇతర దేశాలలో పెద్దది, బలవంతమైన రష్యా దేశానికి ఎన్ని పౌన్ల పండ్లు పంపారు ? రష్యా దేశం వారికి యీ దేశాన్నించి పండ్లు తెచ్చుకునే అలవాటు లేదా ? యీ విషయం సభకు తెలియజేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI :— France England లకు పోతున్నప్పుడు, రష్యాకు పంపడంలో ఏమీ అభ్యంతరం ఉండదు. రుచి చూచినప్పుడు ఆ దేశంవారు మాత్రం తెప్పించేకోకుండా ఉంటారా ?

Sri P. PUNDARIKAKSHACHARYULU :— మంత్రిగారు cold storage విషయం కూడా ఆలోచిస్తారా ? లేక cold storage లో పెట్టేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI:—మీరు జాగ్రతగా ఉన్నారు కనుక ఈ పని జరుగదు. అది cold storage లో వేస్తే hot storage ఉండనే ఉంది.

Sri PRAGADA KOTAIAH —మంత్రిగారు Marketing Board ఏర్పాటుచేస్తున్నామన్నారు. అది ప్రభుత్వానికి సలహా ఇవ్వడంకోసమా, వ్యాపారం నిర్వహించడంకోసమా? వ్యాపారం నిర్వహించడం కోసం అయితే పెట్టుబడి ఎలావస్తుందో వివరాలు తెలియజేస్తారా? లేక బోర్డును సహకారపద్ధతులపై నిర్మిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI — మామూలుగా చెప్పేసామెత ప్రకారం పిల్లపుట్టకముందే పేరుపెట్టమంటే ఎట్లా? Marketing Board ఏర్పడినతరువాత co-operative basis మీద పెట్టాలో, Co-operative basis మీద పెడితే దివాలా తీస్తుందని, తెలిస్తే మార్పు చెయ్యవలసిన సంగతి ఆలోచించవలసి ఉంటుంది.

Sri PRAGADA KOTAIAH — Marketing Board అనేది వ్యాపారం నిర్వహించుటకా లేక ప్రభుత్వానికి సలహా యివ్వడానికా? దాని నిర్మాణం, నిర్వహణ విధులను గూర్చి చెప్పగలరా?

The Hon. Sri P. THIMMA REDDI — ఈ యోచనలు ఇప్పుడే చేస్తూంటే పత్రికలలో కార్టూనులు వేయుటకు సిద్ధంగా ఉంటాయి. ఏర్పడిన తరువాత ఈ విషయాలన్నీ ఆలోచించవచ్చు. ఈ వస్తు సక్రమంగా ఎల్లా market అవుతాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ముందుగానే అణాపైసలతో లెక్క చెప్పమంటే ఎట్లా.

Sri N. SIVARAMI REDDI:—Cold storage వల్ల పండ్లు ఎంతకాలం preserve చేయవచ్చును? Rajampet వద్ద Fruit Canning factory పెట్టుబడి డబ్బు sanction అయినప్పటికీ Bio-chemist లేకపోవడం వల్ల అది పనిచేయడంలేదు. త్వరలో bio-chemist ను నియమిస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI:—Cold storage వల్ల ఎంతకాలం నిలవ యుంటుందో scientists చెప్పవలసిన విషయం. ఇతరదేశాలనుంచి ఈ దేశాలకు వచ్చేవికూడా

cold storage లో పెట్టినవే. Kodur లో పెట్టుటకు కావలసిన డబ్బు మంజూరుచేసిన తరువాత Bio-chemist లేక పోతే పని నిలచిపోతుం దనుకోవడం పొరపాటు.

Mr. SPEAKER — ప్రశ్న answer చేయుటకు ముందు science కూడా చదివి సమాధానం చెప్పాలేమో.

Sri K. VEERANNA PADAL —అధ్యక్షా! గూడెం ఏజన్సీలో 10 సంవత్సరములు క్రితం కమలా ఫలములు విరివిగా పండింది కలకత్తా, మద్రాసు పంపిస్తూ యుండేవారు. ఇప్పుడు ఏ కారణం చేతనో తోటలు చనిపోయినవి. మరల తోటల అభివృద్ధికి ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు ద్వారా సలహాలు ఇచ్చి అభివృద్ధి చేస్తారా?

The Hon. Sri P. THIMMA REDDI — పరిశీలిస్తూ యున్నాం. Forest Department ద్వారాగాని, ప్రజలద్వారా గాని తోటలు పెంచుటకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.

Sri K. GOVINDA RAO .— ఇందాకా మంత్రిగారు ఈ జిల్లాలో మామిడి పండ్లు రుచిచూపించమని అడిగారు. వారడిగిన తరువాత చేయక తప్పదు. అవే కాకుండా జామపళ్ళు, పనసపళ్ళు, కూడా విశేషంగా పండుతాయి. వాటికికూడా Cold-storage సదుపాయాలు కల్గించుటకు ఆలోచిస్తారా?

